ప్రజాశక్తి
బుధవారం 26 జూన్ 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

'ఉపాధి' అరకొరే..!

- నెరవేరని కోటి పనిదినాల లక్ష్యం
- కూలి కూడా తక్కువ పడుతున్న వైనం
- వసతులను కూడా కల్పించని ప్రభుత్వం



ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకుంటున్న వ్యవసాయ కార్మిక సంఘం నేతలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా జిల్లాలోని కూలీలకు అరకొరగానే పనులు లభిస్తున్నాయి. కోటి పనిదినాల కల్పన లక్ష్యం అనేది కలగానే మిగిలిపోయింది. గడిచిన మూడేళ్ల కాలంగా ప్రతి ఏటా జిల్లాలోని ఉపాధి హామి కూలీల అవసరాల మేరకు పనులు కల్పించడంలో పాలకులు, అధికారులు విఫలమయ్యారు.

జిల్లాలోని 25 మండలాల్లోని 458 పంచాయతీల్లో 2,58,369 మందికి జాబ్ కార్డులున్నాయి. ఇందులో ఎస్‌సి కుటుంబాలు ▶ 3లో



మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

స్వతంత్ర శక్తిగా బలపడేందుకు సిపిఎం కృషి

పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

మెయిన్ ▲

రేపు జాబ్‌మేళా

ప్రజాశక్తి-మార్కాపురం

స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఈ నెల 27వ తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ మేళం నరేంద్రనాథ్ తెలిపారు. ఐటిఐ చివరి సంవత్సరం విద్యార్థులతో పాటు ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థులు ఈ ఎంపికలో పాల్గొనవచ్చున్నారు. ఈ జాబ్‌మేళా ఎంపికలో అమర్‌రాజా బ్యాటరీస్, హెటిరో డ్రగ్స్, ఏషియన్ పెయింట్స్, తోషిబా ఎలక్ట్రికల్స్, జనతా ఆటో సొల్యూషన్స్, రిట్జ్ గ్రూఫ్ ఆఫ్ కంపెనీ, జాన్‌సన్ లిఫ్ట్స్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు ఆయిన యగటిల నాగేశ్వరరావు తండ్రి నాగయ్య, మెదటి స్టీట్, గవర్నమెంట్ హాస్పటల్ వెనుక, మార్టూరు అను వారు నాకు ఇచ్చిన సంజాయిషి మేరకు దిగువ నోటీసు జారి చేయటమైనది. నిన్నటి దినము అనగా తేది. 24-06-2024 నాక్లయింటు యగటిల నాగేశ్వరరావు గారు తన వ్యక్తిగత అవసరముల నిమిత్తము మార్టూరు నుండి ఒంగోలుకు వచ్చు సమయములో తనకి సంబందించిన ఆంద్రా బ్యాంకు చెక్కులు ఆనగా శ్రీ లక్ష్మి గ్రానైట్స్ మార్టూరు పేరున పాత అంద్రా భ్యాంకు కు సంబందించిన చెక్కులు పొయినవి, కాగా సదరు వ్యాపార సంస్థ ఎనిమిది సంవత్సరముల కిత్రమే మూసివేసినారు. సదరు చెక్కులతొ పాటు రెండు ఖాళి ప్రామిసరి నోట్లు కూడా కలవు.

నా క్లయింటు చుట్టుప్రక్కల వారిని విచారించిననూ ఎటువంటి ఫలితము లేకపోయినది. సదరు చెక్కులను ఉపయోగించుకొని నా క్లయింటును ఎవరైనా ఇబ్బంది పేట్టాలని చూచిన వారిపై నా క్లయింటు తీసుకొనబోవు చట్టపరమైన చర్యలకు వారు పూర్తి బాధ్యులని బహిరంగముగా తేలియపరచట మైనది. ఎవరికైనా సదరు భ్యాగు దోరికిన మాకు అప్ప చెప్పిన వారికి తగిన పారితోషికము ఇవ్వగలవారము.

సంప్రదించవలసిన చిరునామా
రామకృష్ణ A.V
అడ్వకేట్, ఒంగోలు
సెల్ : 9848624147

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఇ.ఎ.28/2024
ఇన్
ఇ.పి.70/2016
ఇన్
ఓ.ఎస్.239/2015

నాగిరెడ్డి గోవిందరెడ్డి .... పిటీషనర్/డి.హెచ్.ఆర్
వర్సెస్
రాచవేల్పుల అరుణ............ రెస్పాండెంట్/జె.డి.ఆర్

టు,
రాచవేల్పుల అరణ, భర్త: భీమరాజు
డోర్ నెం: 3-30, జయప్రకాష్‌వీధి
కంభం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఇ.ఎ.ను పిటీషనర్/డి.హెచ్.ఆర్ ఇ.పి. షెడ్యూలులోని నీయొక్క 1వ అయిటము ప్రకాశం జిల్లా కంభం ఇలాఖాలోని ఖాళీ స్థలము సర్వే నెం: 90/బి1, బి1 మరియు సర్వే నెం: 90/బి2 వెరసి ఎ॥0.04 సెం॥ను స్వాధీనము చేయుట కొరకు దాఖలు చేసి యున్నాడు. ఘనమైన కోర్టు వారు నీకు నోటీసు పంపిననూ నీవు తీసుకొనుట లేదు. కావున కోర్టు వాయిదా 03-07-2024న ఉదయం 10:30 గంటలకు నీవు హాజరై ఏమైనా అభ్యంతర ములు ఉన్నయెడల తెలియజేయవలసినది. లేని యెడల నీ పరోక్షమందు ఈ పిటీషన్‌ను విమర్శచేసి తీర్మానించ బడునని తెలుసుకొనవలసినది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
యేర్వ వెంకటేశ్వరరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9440482822.

టెండరు ప్రకటన
గ్రామ పంచాయితీ కార్యాలయము - వలివేరు.

ఆర్.ఓ.సి.నెం.07/2024, **తేది: 25-06-2024**

బాపట్ల జిల్లా, చుండూరు మండలం, వలివేరు గ్రామ పంచాయితీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూలు లో చూపిన సామానులు సరఫరా చేయుటకు సీల్డ్ టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయం లో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది.03-07-2024 తేది మధ్యాహ్నం 03-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 03-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలులో తెలిపిన ధరావత్తు చెల్లించిన రసీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయ పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం	వివరములు	ధరావత్తు. (రు.)
1	2024-25 సం.నకు పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	200.00
2	2024-25 సం.నకు పంచాయితీకి అవసరమగు చేతిపంపు సామానులు సరఫరా చేయుట	200.00
3	2024-25 సం.నకు పంచాయితీకి అవసరమగు స్టేషనరి సామానులు సరఫరా చేయుట	200.00
4	2024-25 సం.నకు పంచాయితీకి SWPC షెడ్ & PWS సామానులు సరఫరా చేయుట	200.00

స్థలం: వలివేరు
తేది: 25.06.2024

(సం/-). **జి.రవి కుమార్,**
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ - వలివేరు.

గ్రామ పంచాయితీ కార్యాలయం - కొమరోలు
కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: 05/2024 **తేది : 25-06-2024**

ప్రకాశంజిల్లా, కొమరోలుమండలం, కొమరోలు గ్రామపంచాయితీ 2024-2025 సంవత్సరమునకు తేది:01-07-2024 నుండి 30-06-2025 వరకు కాంట్రాక్టు పద్ధతిపై పనులు నిర్వహించులకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. కొమరోలు గ్రామపంచాయితీ కార్యదర్శి గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది: 29-06-2024 ఉదయం 10 గంటల నుండి ఈ కార్యాలయము నందు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 3.00 గం.లకు హాజరు అయిన టెండరు దార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరు షెడ్యూల్లో వివరముల ప్రకారం షరతులు, నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలుకు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరుగులకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారములు కలవు.

వ.నెం.	వివరములు	వర్తించు కాలం	సంఖ్య	ధరావత్తు.
1	రక్షిత మంచినీటి సరఫరా	01-07-2024 నుండి 30-06-2025 వరకు	3	రూ.100/-
2	స్వీపర్ కమ్ డ్రైవర్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	2	రూ.100/-
3	ఎలక్ట్రీషియన్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ.100/-
4	రికార్డు అసిస్టెంట్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ.100/-
5	ఆటో డ్రైవర్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ.100/-

షరతులు: 1. కాంట్రాక్టు 1 సంవత్సరకాలం అవగా 01-07-2024 నుండి 30-06-2025 వరకు మాత్రమే అమలులో ఉండును
2. గ్రామపంచాయితీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
వారికి కలదు.
3. పని సంతృప్తికరముగా లేని యదల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామపంచాయితీ

సం/- శ్రీ **కావాడి సురేష్ కుమార్,**
పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ,
కొమరోలు, ప్రకాశంజిల్లా,

టెండరు ప్రకటన
గ్రామపంచాయతీ కార్యాలయం - రాచూరు

తేది: 26-06-2024

బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, రాచూరు గ్రామపంచాయతీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ దాఖలా సామాన్లు సరఫరా చేయుటకు షీల్డ్ వేసిన టెండర్లు కోరబడుతున్నవి. సదరు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ది.29-06-24 తేదీ మధ్యాహ్నం 2:00 గంటలకు సీల్డ్ వేసిన టెండర్లు సేకరించబడి అదే రోజు మధ్యాహ్నం 2:30 నిమిషాలకు అప్పటికి హాజరైన టెండర్దారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి టెండర్లు తెరవబడును. టెండర్ దాఖలు చేయువారు షెడ్యూల్ దాఖల ధరావత్తు చెల్లించి రసీదును టెండర్ కు జత చేయవలెను. ధరావత్తులు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. టెండర్లు తిరస్కరించుటకు లేదా ఆమోదించు టకు కార్యదర్శి వారికి పూర్తి అధికారం కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనిచేయు వేళాలందు సంప్రదించవలెను.

వ.నెం	వివరములు	ధరావత్తు. (రు.)
1	2024-25 సం.నకు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	100.00
2	2024-25 సం.నకు పంపు సామాన్లు సరఫరా చేయుట	100.00
3	2024‑25 సం.నకు పిడబ్ల్యూఎస్ సామాన్లు సరఫరా చేయుట	100.00

(సం/-). **ఎ.శ్రీదేవి,**
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, రాచూరు

టెండరు ప్రకటన
గ్రామపంచాయతీ కార్యాలయం - ఓలేరు

తేది: 26-06-2024

బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, ఓలేరు గ్రామపంచాయతీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ దాఖలా సామాన్లు సరఫరా చేయుటకు షీల్డ్ వేసిన టెండర్లు కోరబడుతున్నవి. సదరు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ది.29-06-24 తేదీ ఉదయం 11 గంటలకు సీల్డ్ వేసిన టెండర్లు సేకరించబడి అదే రోజు ఉదయం 11:30 నిమిషాలకు అప్పటికి హాజరైన టెండర్దారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి టెండర్లు తెరవబడును. టెండర్ దాఖలు చేయువారు షెడ్యూల్ దాఖల ధరావత్తు చెల్లించి రసీదును టెండర్ కు జత చేయవలెను. ధరావత్తులు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. టెండర్లు తిరస్కరించుటకు లేదా ఆమోదించుటకు కార్యదర్శి వారికి పూర్తి అధికారం కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనిచేయు వేళాలందు సంప్రదించవలెను.

వ.నెం	వివరములు	ధరావత్తు. (రు.)
1	2024-25 సం.నకు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	100.00
2	2024-25 సం.నకు పంపు సామాన్లు సరఫరా చేయుట	100.00
3	2024‑25 సం.నకు పిడబ్ల్యూఎస్ సామాన్లు సరఫరా చేయుట	100.00

(సం/-). **ఎ.శ్రీదేవి,**
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, ఓలేరు

టెండరు ప్రకటన
గ్రామపంచాయతీ కార్యాలయం- కన్నెగంటివారిపాలెం

తేది: 26-06-2024

బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, కన్నెగంటివారిపాలెం గ్రామపంచాయతీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ దాఖలా సామాన్లు సరఫరా చేయుటకు షీల్డ్ వేసిన టెండర్లు కోరబడుతున్నవి. సదరు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ది.29-06-24 తేదీ ఉదయం 12:00 గంటలకు సీల్డ్ వేసిన టెండర్లు సేకరించబడి అదే రోజు ఉదయం 12:30 నిమిషాలకు అప్పటికి హాజరైన టెండర్దారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి టెండర్లు తెరవబడును. టెండర్ దాఖలు చేయువారు షెడ్యూల్ దాఖల ధరావత్తు చెల్లించి రసీదును టెండర్ కు జత చేయవలెను. ధరావత్తులు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. టెండర్లు తిరస్కరించుటకు లేదా ఆమోదించుటకు కార్యదర్శి వారికి పూర్తి అధికారం కలదు

వ.నెం	వివరములు	ధరావత్తు. (రు.)
1	2024-25 సం.నకు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	100.00
2	2024-25 సం.నకు పంపు సామాన్లు సరఫరా చేయుట	100.00
3	2024-25 సం.నకు పిడబ్ల్యూఎస్ సామాన్లు సరఫరా చేయుట	100.00

(సం/-). **ఎ.శ్రీదేవి,**
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, ఓలేరు

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన గుంటూరు జిల్లా, గుంటూరు టౌన్ నివాసము వీరంకి సాంబశివరావు కుమారుడు వీరంకి రామక్రిష్ణ ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మంది ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా.

1. లోగా ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్థిని నరసరావుపేట డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్, ఒంగోలు స.రి యిలాకా ఒంగోలు మండలం, ఒంగోలు గ్రామ కాపురస్తులు నూకల సుబ్బయ్య గారి కుమారుడు నూకల శ్రీరాములు ఈయన కుమారులు నూకల వెంకటేశ్వర్లు, నూకల బసవయ్య, నూకల రంగనాయకులు మొదలగు వారి నుండి పల్లపోతు వీరభద్రుడు గారి కుమారుడు మల్లిఖార్జునస్వామి, ఒంగోలు స.రి వారి ఆఫీసులో దస్తావేజు నెం.2692/1965రుగా రిజిష్టరు పొంది సర్వసంపూర్ణ హక్కులతో నిర్వివాదముగా అనుభవిచుచున్న ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని మాక్లయింటు కొనుగోలు చేయదలు చుకున్నారు. కనుక ఈ క్రింది షెడ్యూలు దాఖలాస్టిపై ఎవరికైననూ ఎటువంటి అభ్యంతరములు గాని ఆక్షేపణలు గాని, తాకట్టులు గాని, హక్కులుగాని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన ఏడు (7) దినముల లోపల వ్రాతపూర్వకమయిన ఆధారాలతో క్రింది అడ్రస్సుకు తెలియజేయవలెను. లేనియెడల సదరు ఆస్థి నిర్వివాదమయిన ఆస్థి అని ధృవపరచుకొని, మాక్లయింటు తన పేరుతో గాని, తన ఆర్డరు పొందిన వారి పేరుతో గాని విక్రయ పత్రం పొందగలడు. దరిమిలా సదరాస్థిపై ఎటువంటి ఆక్షేపణలు వచ్చిన యెడల అట్టివి మా క్లయింటు హక్కులను బద్ధపరచ జాలవని ఇందుమూలముగా యావన్మందికి తెలియజే యడమైనది.

షెడ్యూలు

ఒంగోలు సబ్ రిజిష్టరు యిలాకా, అద్దేపల్లి వారి వీధి, 4వ వార్డు 3వ బ్లాకు, టియస్ నెం.208 సుమారు 187-43 చదరపు అడుగులు విక్రయ ఖాళీ స్థలమునకు హద్దులు.

తూర్పు : తాతా చెంచురామయ్య, చుండూరి రామస్వామి వగైరాల ఆస్థి,
దక్షిణం : రోడ్డు కొంత మేరకు, చుండూరి రామస్వామి వగైరాల ఆస్థి కొంత వరకు,
పడమర : చలువాది గురవయ్య వగైరాల ఆస్తి,
ఉత్తరం : బొమ్మిశెట్టి మదు వగైరాల ఆస్తి,

ఈ హద్దులలోని 20.82 చదరపు గజములు లేక 187-43 చదరపు అడుగులు లేక సుమారు 2 గదులు 43.43 చదరపు అడుగులు లేక 17.04 చదరపు మీటర్లు ఖాళీ స్థలము.

ఒంగోలు
తేది : 25-06-2024

ఇట్లు
ఎమ్.క్రిష్ణారావు,
అడ్వకేట్ ఒంగోలు
సెల్ నెంబర్ : **9848688079**

వైస్ ఎంపిపి ఇంట్లో చోరీ

ప్రజాశక్తి-తర్లుపాడు

తర్లుపాడు వైస్ ఎంపిపి కందుల సుజాత ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఇంటి తాళాలు పగులగొట్టి లోనికి ప్రవేశించి బీరువాలో దాచిన రూ.72,500 నగదు, 3 జతల బుట్ట కమ్మలు, రెండు జతల కమ్మలు, రెండు బాస్‌లెట్లు, 12 ఉంగరాలు కలిపి రూ. 6,00,000 విలువైన ఎనిమిది తులాల బంగారాన్ని అపహరించారు. పోలీసుల కథనం ప్రకారం... తర్లుపాడు మండలం నాగేండ్ల ముడుపు ఎస్‌సి కాలనీకి చెందిన తర్లుపాడు వైస్ ఎంపిపి కందుల సుజాత భర్త ఎలీషా సోదరుడు కర్ణాటక రాష్ట్రంలోని బెలగాం ప్రాంతంలో స్థిరపడ్డాడు. ఇటీవల ఆయన మృతి చెందాడు. దీంతో ఇంటికి తాళం వేసి వైస్ ఎంపిపి తమ కుటుంబ సభ్యులతో కలిసి బెలగాం వెళ్లారు. పెద్దకర్మ అయ్యే వరకూ అక్కడే ఉండి రావాలని భావించారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి చోరీ



ఘటనా స్థలంలో వేలి ముద్రలు సేకరిస్తున్న క్యూస్ టీం

పాల్పడ్డారు. వైస్ ఎంపిపి కుటుంబ సభ్యులు స్వగ్రామానికి బయలు దేరాడు. సోమవారం రాత్రికి వైస్ ఎంపిపి పుట్టినిల్లు అయిన బేస్తవారిపేట మండలం సలకలవీడు గ్రామానికి చేరుకున్నారు. వైస్ ఎంపిపి తమ్ముడు అబ్రహం లగేజీ తీసుకొని మంగళవారం ఉదయం నాగేండ్ల ముడుపు గ్రామానికి వచ్చాడు. ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటాన్ని గమనించి లోనికి వెళ్లి చూశాడు. బీరువాలు పగలగొట్టి ఉండడంతో దొంగతనం జరిగినట్లుగా గుర్తించి సుజాతకు సమాచారం అందించాడు. దీంతో సుజాత తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామానికి వచ్చారు. చోరీ గురించి ఎస్ఐ వేముల సుధాకర్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీంను పిలిపించి ఘటన స్థలంలో వేలిముద్రలు సేకరించారు. బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

'ఉపాధి' అరకొరే.!

(మొదటిపేజీ తరువాయి)

82,418, ఎస్‌టి కుటుంబాలు 10,820, ఇతరవర్గాల వారి కార్డులు 1,65,131 ఉన్నాయి. ఇందులో మహిళా జాబ్ కార్డుదారులు 1,36,762 మంది ఉన్నారు. మూడేళ్ల క్రితమే జిల్లాలో కోటి పనిదినాలు కల్పించే దిశగా పనులు చేపడుతున్నట్లు చెప్పారు కానీ నేటికి ఈ దశగా పనుల కల్పన జరగలేదు. ఈ ఏడాది కూడా 74,26,878 పనిదినాల కల్పన లక్ష్యంగా నిర్ణయించారు. స్థానిక అవసరాల మేరకు ఉపాధి హామీ పనులు చేపట్టాల్సి ఉంది. గ్రామసభలు జరిపి స్థానికంగా అవకాశం ఉన్న అన్ని రకాల పనులనూ చేపట్టాలి. నిబంధనల మేరకు గ్రామాల్లో చేపట్టే పనుల్లో 65 శాతం నేల, నీరు, వృక్ష సంపద పెంపుదలకు కేటాయించాలి. వ్యవసాయ అనుబంధ రంగాల కోసం పనులు చేపట్టాలి. జిల్లాలో ఉన్న సముద్రతీర ప్రాంత మండలాలు, మిగతా ఎగువ ప్రాంత మండలాల వారీగా పనులను గుర్తించాలి. కాలువలు, చెరువులు, మడ అడవులు, పండ్లతోటల అభివృద్ధి, నీటి కుంటల ఏర్పాటు పనులు చేపట్టాలి. కానీ గడిచిన మూడేళ్లుగా రాష్ట్ర వాటా నిధులు సక్రమంగా విడుదల కాని కారణంగా పలు రకాల పనులు చేపట్టిన పరిస్థితి లేకపోయింది. ఈ కారణంగా ఉపాధి హామీ కూలీలకు అవసరాల మేరకు పనులు దక్కిన పరిస్థితులు లేకపోయాయి.

ఉపాధి కూలీలకు ఏడాది కాలంలో 150 నుంచి 200 రోజులు ఖచ్చితంగా పని కల్పించాలి. గతంలో పని ప్రదేశంలో పనిచేయటానికి పలుగు, పారా, తట్టకి ప్రతి సంవత్సరం నగదు ఇచ్చేవారు. కానీ గత మూడేళ్లుగా ఇవ్వటం లేదు. జిల్లా అధికారుల తనిఖీల సమయంలో ఉపాధి కూలీలకు ఎండలో రక్షణ కోసం టెంట్లు, మజ్జిగ, ఆరోగ్య రక్షణ చర్యలు ఉండేవి. వాటన్నింటినీ నిలిపేశారు. ఉపాధి కూలీలకు నిర్దేశించిన యాప్ లింకులో ఫొటోలు తీసి కూలీల హాజరు వేయాలి. కానీ సిగ్నల్స్ లేక పని ఒక చోటు చేస్తే మరో చోట హాజరు వేయవలసి వస్తుంది. దీనివల్ల ఉదయం పనితో పాటు కూలీలు ఎక్కువగా నడవవలసి ఉంటుంది. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా రోజుకి 600 రూపాయలు కూలి ఇవ్వాలని వారు కోరుతున్నారు. కేంద్రం రూ.300 కూలి నిర్ణయించినప్పటికీ జిల్లాలో రోజు కూలి రూ.267గా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో జిల్లాలో రానున్న కాలంలో అయినా ఉపాధి కూలీలకు మెరుగైన వేతనంతో ఎక్కువ పనిదినాలు కల్పించాలని కోరుతున్నారు.

పెండింగ్ వేతనాలివ్వాలి

టి.కృష్ణమోహన్,వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి, బాపట్ల జిల్లా

ఉపాధి కూలీలకు 15 రోజులకు ఒకసారి డబ్బులు విడుదల కావాలి గానీ గత 6 వారాల నుండి వేతనాలు రాలేదు. జిల్లా అధికారుల నుంచి పనులకు అనుమతి లేకపోవడం వల్ల మండల స్థాయిలో పనులు ఆగిపోయాయి. జిల్లాలో చాలా చోట్ల పనులు అపారు. ఆపిన చోట వెంటనే పనులు ప్రారంభించాలి. కేంద్రం ప్రభుత్వం ఉపాధి హామీకి గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ.30 వేల కోట్ల రూపాయలు కోత విధించింది. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా ఉపాధిని నిర్వీర్యం చేస్తోంది. రోజు కూలి రూ.600 కి పెంచాలి. ఉపాధి వేతనాలు వెంటనే విడుదల చేయాలి. జిల్లా అధికారుల చొరవ చేసి ఎక్కువ రోజులు పని కనిపించాల్సిన అవసరముంది.

ఎస్ఐ ఇసుక దందాపై విచారణకు ఆదేశం

ప్రజాశక్తి-శింగరాయకొండ

జరుగుమల్లి పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన సమయంలో షేక్ రజియా సుల్తానా బేగం అక్రమ ఇసుక దందాపై విచారణపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జర్నలిస్టు నాగార్జున రెడ్డి ఎస్‌పిని మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశాడు. ఎస్‌పి నాగార్జున రెడ్డి ఫిర్యాదు ప్రకారం... జరుగుమల్లి పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన సమయంలో రజియా సుల్తానా బేగం ఇసుక దండా నిర్వహించినట్లు అప్పట్లో జిల్లా కలెక్టర్, ఎస్‌పి కార్యాలయాలకు ఫిర్యాదులు అందాయి. ఆ ఫిర్యాదులపై సక్రమంగా దర్యాప్తు చేయకుండా అప్పటి ఒంగోలు డిఎస్‌పి బుట్ట దాఖలు చేశారంటూ నాగార్జున రెడ్డి ఎస్‌పిని స్వయంగా కలిసి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులపై జరుగుమల్లి పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు పరిశీలించకుండానే రెవెన్యూ, పోలీస్ అధికారులు జాయింట్ ఆపరేషన్ జరిపారని, పెద్ద మొత్తంలో ఫెనాల్టీలు విధించి కేసులు నమోదు చేశామని, ఫిర్యాదు దారుడి ఆరోపణలలో వాస్తవం లేదంటూ ఎస్ఐ రజియా సుల్తానా బేగంకు అనుకూలంగా వ్యవహరిస్తూ అప్పటి డిఎస్‌పి పోలీస్ ఉన్నతాధికారులను తప్పుదారి పట్టిస్తూ తప్పుడు నివేదిక ఇచ్చారంటూ నాగార్జునరెడ్డి ఫిర్యాదులో ఆరోపించారు. ఆ నివేదికతో పాటు సరైన ఆధారాలు చూపలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. జరుగుమల్లి పోలీస్ స్టేషన్, జిల్లా పోలీసు కార్యాలయం ద్వారా ఫిర్యాదులపై చేపట్టిన చర్యలు, వాటి తాలూకు రికార్డుల సమాచారం తనకు అందజేయాలని కోరుతూ నాగార్జునరెడ్డి సమాచార హక్కు చట్టం ద్వారా కోరారు. అందుకు పోలీసు అధికారులు సహకరించ లేదు. దీంతో నాగార్జున రెడ్డి సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషన్‌ను ఆశ్రయించారు. ఈ ఘటనపై విచారణ జరిపించాలని సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషన్ ఎస్‌పిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో జరుగుమల్లి పోలీసులు నాగార్జన రెడ్డికి రికార్డులు అందజేశారు. అయితే ఆ రికార్డుల్లో డిఎస్‌పి, పోలీసు, తహశీల్దారు కార్యాలయం నివేదికకు పొంతన లేకుండా ఉంది. దీంతో నాగార్జునరెడ్డి మరోసారి ఎస్‌పిని, సమాచార హక్కు చట్ట కమిషనర్‌ను కలిసి రికార్డుల్లో పొంతన లేని విషయం గురించి వారి దృష్టికి తీసుకెళ్లారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ పట్టుబడిన ట్రాక్టర్లు, లారీలు, ఎడ్ల బండ్లను మండల మెజిస్ట్రేట్ అప్పగించకుండా ఎస్ఐ ఏకపక్షంగా వ్యవహరించినట్లుగా నాగార్జునరెడ్డి ఫిర్యాదు చేశాడు. సొంత మధ్యవర్తులను ఏర్పాటు చేసుకొని తప్పుడు రికార్డులు సృష్టించి పట్టుకున్న ఇసుకను విక్రయించి అక్రమాలకు పాల్పడినట్లు పేర్కొన్నారు. తాజాగా నాగార్జున రెడ్డి మంగళవారం ఎస్‌పిని కలిసి అక్రమాలకు పాల్పడిన ఎస్ఐ రజియా సుల్తానా బేగం, ఆమెకు సహకరించిన పోలీసు ఉన్నతాధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని పోలీసు వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కలిగించేవచర్యలు తీసుకోవాలని నాగార్జునరెడ్డి కోరారు. దీంతో ఎస్‌పి సమగ్ర దర్యాప్తు జరిపి, సక్రమమైన నివేదిక సమర్పించాలని అడిషనల్ ఎస్‌పి (క్రైమ్)ని ఆదేశించినట్లు నాగార్జునరెడ్డి తెలిపారు.

ఎంఇఒ నాగేంద్రవదన్‌కు పితృవియోగం

ప్రజాశక్తి-చీమకుర్తి

ఎంఇఒ బత్తుల నాగేంద్రవదన్‌కు పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి, విశ్రాంత రెవెన్యూ ఉద్యోగి బత్తుల సుబ్బారాయుడు (76) గుండెపోటుతో సోమవారం రాత్రి మృతి చెందాడు. చీమకుర్తి అంబేద్కర్ నగర్‌లోని వారి స్వగృహంలో సుబ్బారాయుడు భౌతికాయాన్నిపలువురు సందర్శించి నివాళులర్పించారు. ఎంఇఒ నాగేంద్రవదన్‌కు సానుభూతిని తెలిపారు. సుబ్బారాయుడు చేసిన సేవలను కొనియాడారు. సుబ్బారాయుడుకు నివాళులర్పించిన వారిలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కె. అక్బర్, చలువాది శ్రీను, కోశాధికారి పి.వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు



నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

బి. వసంతరావు,పి.దేవదాస్, ఎస్‌కె.శిలార్, బండి శ్రీనివాసరావు,ముప్పరాజు వెంకటరావు, పీరుసాహెబ్, వీరారెడ్డి, గుద్దంటి వెంకటేశ్వర్లు, పి.రమేష్, అర్జున్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ,టిడిపి నాయకులు కాట్రగడ్డ రమణయ్య తదితరులు ఉన్నారు.



మృతి చెందిన ఖాజా రహంతుల్లా

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - మద్దిపాడు

ఆటోను గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని వేల్లంపల్లి బ్రిడ్జి పై మంగళవారం వేకువజామున చోటు చేసుకుంది. మద్దిపాడు ఎస్ఐ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. లింగసముద్రం మండలం పెద్దపవని గ్రామానికి చెందిన ఎస్.కె ఖాజా రహంతుల్లా (27) లింగసముద్రం నుంచి గుంటూరు మిర్చి యార్డుకు ఆటోలో మిరపకాయల బస్తాలు తీసుకొని వెళ్తున్నాడు. ఘటనా స్థలం వద్దకు వచ్చేసరికి ఆటో ముందు టైరు పంచర్ అయ్యింది. దీంతో ఖాజా రహంతుల్లా ఆటోను రోడ్డు ప్రక్కన నిలిపి టైరు మార్చుకుంటున్నాడు. అదే సమయంలో వెనకనుంచి వస్తున్న గుర్తు తెలియని వాహనం ఆటోను ఢీకొట్టంది. ఖాజా రహంతుల్లా అక్కడికక్కడే మతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు.

మహిళను చంపిన చిరుత

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

కట్టెల కోసం వెళ్లిన మహిళపై చిరుత పులి దాడి చేసి.. చంపేసింది. ఈ ఘటన నంద్యాల-గిద్దలూరు రోడ్డులో నల్లమల అటవీ ప్రాంతం పచ్చర్ల గ్రామంలో వంక వద్ద మంగళవారం వెలుగుచూసింది. అందిన వివరాల ప్రకారం.. షేక్ మెహరున్నిసా అనే మహిళ కట్టెలు ఏరుకుంటుండగా అకస్మాత్తుగా వచ్చిన చిరుత పులి ఆమెపై దాడి చేసింది. చంపి తలను తినేసింది. మెహరున్నిసా కేకలు విని.. చుట్టుపక్కల వారు వంక వద్దకు వెళ్లేసరికే ఆమె మొండెం మాత్రమే కనిపించింది. గత నాలుగు రోజుల క్రితం షేక్ బీబీ అనే మహిళా కూలీపై కూడా చిరుతపులి దాడి చేసింది. చిరుతను పట్టుకోవడానికి 10 కెమెరాలతో అటవీ శాఖ అధికారులు నిఘా పెట్టారు. రెండు బోన్లు కూడా ఏర్పాటు చేశారు.



ర్యాలీలో పాల్గొన్న అధికారులు, ఉపాధ్యాయులు

'నేను బడికిపోతా' ర్యాలీ

ప్రజాశక్తి- కొత్తపట్నం

బడిఈడు పిల్లందరినీ పాఠశాలలో చేర్పించాలని ఇఒఆర్‌డి బాలచెన్నయ్య తెలిపారు. నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా స్థానిక బస్టాండ్ సెంటర్‌లో విద్యార్థులు మంగళవారం మానవ హారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు, తులసి కుమారి, పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇఒఆర్‌డి మాట్లాడుతూ 6 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలు బడిలోనే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఫిజికల్ డైరెక్టర్ సాయి కిషోర్, ఫయాజ్, భాను ప్రతాప్, జీవశాస్త్ర ఉపాధ్యాయులు ధనలక్ష్మి ,భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయ సెక్రటరీ హరిబాబు, సిఆర్‌పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి నియోజకవర్గ విద్యారంగ ప్రత్యేక అనుబంధం


విద్యుత్ సబ్‌స్టేషన్‌కు స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

సబ్‌స్టేషన్‌కు స్థల పరిశీలన

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణ అభివృద్ధితోపాటు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఈనాటి ప్రభుత్వం ముందడుగులో ఉంది. గతంలో టిడిపి హయాంలో ఏర్పాటు చేసిన టిట్కో గృహాల సముదాయాల వద్ద సబ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు రెవిన్యూ, పురపాలక సంఘం సిబ్బంది, కమిషనర్, విద్యుత్ ఈఈ, డిఈ, కనస్ట్రక్షన్స్ ఎడిఈ, ఎఈ స్థలాన్ని పరిశీలించారు. సింగరకొండ సమీపంలోని టిట్కో గృహాల సముదాయాల వద్ద సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసేందుకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలతో స్థలాన్ని పరిశీలించారు. సబ్ స్టేషన్‌కు నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు సమాచారం. టిట్కో గృహాల సముదాయం వద్ద నూతనంగా నిర్మించబోయే సబ్‌స్టేషన్ గ్రామీణ ప్రాంతాలకు కూడా నాణ్యమైన విద్యుత్తు అందించవచ్చని విద్యుత్ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఈఈ మస్తాన్‌రావు, ఎడిఇ నాగేశ్వరరావు, ఎఈ మైలా శ్రీనివాసరావు తోపాటు తెలుగుదేశం నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు, కౌన్సిలర్ విజయలక్ష్మి, మాధవరావు, తెలుగుదేశం నాయకులు కోనేటి అనిల్, కాకాని అశోక్, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.


సమీక్ష సమావేశంలో ఎస్ఎస్ఎ ఎఎంఒ మోజెస్

విద్యా వనరుల కేంద్రంలో సమీక్ష

ప్రజాశక్తి - సంతమాగులూరు

బడి మానేసిన పిల్లలను గుర్తించి మరలా పాఠశాల్లో చేర్పించాలని సమగ్ర శిక్ష ఎఎంఒ మోజేష్, ఎఎల్ఎస్ సత్యసాగర్ ఉపాధ్యాయులకు సూచించారు. స్థానిక ఎంపీపీ ఎస్‌సిడి పాఠశాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థినిని వారి తల్లిదండ్రుల సమక్షంలో అడ్మిషన్ చేయించారు. అనంతరం విద్యా వనరుల కేంద్రంలో సిఆర్‌పిఎస్, ఐఇఆర్‌పిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలని సూచించారు. నూతనంగా పాఠశాల్లో చేరిన పిల్లల వివరాలు, బడి బయట పిల్లల వివరాలు, విద్యార్థులకు సంబంధించిన విద్యాసామాగ్రి పంపిణీపై సమీక్ష చేశారు. కార్యక్రమంలో సిఆర్‌పిలు ఆంజనేయులు, కోటేశ్వరరావు, ఐఇఆర్పిలు పిలిప్‌రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.


టెంట్ హౌస్ నూతన కమిటీకి ఎన్నికైన ప్రతినిధులు

టెంట్ హౌస్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - అద్దంకి

రాష్ట్ర టెంట్ హౌస్ అసోషియేషన్ నూతన కార్యవర్గం విజయవాడలోని ఆషా పంక్షన్ హాల్ నందు మంగళవారం ఎన్నుకున్నారు. 25 జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు ఒక కమిటిగా ఏర్పడి ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం త్వరలో జరగనున్నట్లు తెలిపారు. అధ్యక్షులుగా విజయవాడకు చెందిన భాష, వైస్ ప్రెసిడెంట్ వైజాగ్‌కు చెందిన సిహెచ్ సుబ్బారావు, సెక్రటరీ నెల్లూరుకు చెందిన శాంతి హైరర్స్ వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ అద్దంకి భాస్కర్ సప్లయర్స్ గార్లపాటి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు.

అగ్రశ్రేణి ఫలితాలతో 'హోలీ ఫెయిత్'

ప్రజాశక్తి - అద్దంకి

అత్యుత్తమ ఫలితాలతో అగ్రస్థానంలో తమకు తామే నిరంతరం పోటీగా విద్యాబోధన చేస్తున్నట్లు హోలీ ఫెయిత్ విద్యా సంస్థ డైరెక్టర్ పి హెప్సిబా అరుణ్ కుమార్ అన్నారు. పట్టణంలో గత 20ఏళ్లుగా ఏ ఇతర విద్యా సంస్థలు పోటీ పడలేదని అన్నారు. గత సంవత్సరం తమ విద్యార్థుల కంటే ఈ సంవత్సరం తమ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని అన్నారు. ఎప్పటి కప్పుడు తమ విద్యా సంస్థ వార్షిక బోధనా ప్రణాళిక నిర్దేశించుకుని బోధిస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించడంలో తమ కంటే తమ టీం ఉమ్మడి కృషి ఎక్కువని అన్నారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లి, దండ్రులు అందరూ భాగస్వామ్యంగా ఉండి ఉమ్మడి లక్ష్యంతో ప్రయాణాన్ని సాగిస్తున్నట్లు తెలిపారు. 2024 మార్చి 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఎప్పటిలాగే తమ విద్యార్థులు అపూర్వ ఫలితాలు సాధించారని అన్నారు. కె జాహ్నవి 593 మార్కులతో పట్టణం మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. తమ విద్యా సంస్థ నుండి 580పైబడి 10మంది, 550కి పైబడి 21 మంది, 500కు పైబడి 22మంది మార్కులు సాధించారని అన్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరు 550పైగా మార్కులు సాధించగా ప్రతి నలుగురిలో ముగ్గురు 500కు పైగా మార్కులు సాధించారని తెలిపారు. తమ పాఠశాల సరాసరి సగటు మార్కులు 510గా రికార్డు సాధించామని తెలిపారు. పోటీ పరీక్షలైన జెఇఇ, నీట్, ఎంసెట్‌తోపాటు అత్యంత ప్రతిష్టాత్మకమైన సివిల్స్‌లో కూడా తమ పూర్వ విద్యార్థులు రాణిస్తున్నారని అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యా రంగంలో రాబోయే మార్పులకు అనుగుణంగా తమ విద్యార్థులను తీర్చిదిద్దేందుకు తగిన ప్రణాళికతో విద్యా బోధనలో మార్పులు చేస్తున్నామని ఆమె తెలిపారు.

ఉత్తమ బోధన, ఫలితాలే 'బెల్ అండ్ బెన్నెట్' లక్ష్యం

ప్రజాశక్తి - అద్దంకి

నేటి తరగతి గదుల్లోనే రేపటి సమాజ భవిష్యత్తు ఉంటుందన్న మేధావుల ఆలోచనలకు అనుగుణంగా తమ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు బెల్ అండ్ బెన్నట్ హైస్కూల్ కరస్పాండెంట్ విజయ్ కుమార్ అన్నారు. తమ విద్యా సంస్థలో ఆరు నుండి 10వ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించ గలుగుతున్నారని అన్నారు. నర్సరీ నుండి చదువుకున్న విద్యార్థులు మార్కులతో పాటు సమాజంలో విలువైన స్థాయి గల వ్యక్తులుగా గుర్తింపు పొందుతున్నారని అన్నారు. జీవితం అంటేనే సమస్యలు, సవాళ్లని, వాటిని అధికమించి అవకాశాలను అందుకో గల ఆత్మవిశ్వాసం నింపటమే అసలైన విద్యా బోధనని అన్నారు. ఆ దిశగా తమ విద్యా సంస్థ ప్రయాణాన్ని కొనసాగిస్తుందని అన్నారు. 10వ తరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని అన్నారు. బి సాత్విక 587, వి హారిక 580 మార్కులతో ప్రథమ, ద్వితీయ శ్రేణిలో నిలిచారని అన్నారు. 550పైగా 14మంది, 500పైగా 17మంది ఉత్తమ మార్కులు సాధించారని అన్నారు. మూడు దశాబ్దాల తమ ప్రయాణంలో అనేక అపురూపమైన మైలురాళ్లను అధిగమించామని అన్నారు. నిర్మాణాత్మక బోధనతో నిరంతరం కృషి సాగిస్తున్నట్లు విజయ్ కుమార్ తెలిపారు.

'భవిష్య హైస్కూల్'లో అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - అద్దంకి

విద్యా సంస్థ ప్రారంభం నుండి నేటి వరకు అతి సాధారణ విద్యార్థులతో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నామని 'భవిష్య హై స్కూల్' కరస్పాండెంట్ పి మధు సూదన రెడ్డి తెలిపారు. కార్పొరేట్ విద్యా సంస్థల్లో మెరిట్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి అత్యధిక మార్కులు సాధించే ప్రయత్నం చేస్తుంటారని కానీ తమ విద్యా సంస్థ నందు పూర్తి గ్రామీణ నేపథ్యం ఉన్న అతి సాధారణ విద్యార్థులతో అత్యుత్తమ ఫలితాలు సాధించడంతోపాటు నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నామని అన్నారు. 2024 మార్చి 10వ తరగతి ఫలితాల్లో తమ విద్యార్థి షేక్ ఫౌజియా 586 మార్కులతో అగ్రశ్రేణిలో ఉందని అన్నారు. 550పైగా మార్కులను ఆరుగురు విద్యార్థులు సాధించగా 500 పైబడి మార్కులు 11మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. విద్యా ప్రణాళిక, అధ్యాపక బృందం కృషి, శ్రమించిన విద్యార్థులు, సహకరించిన తల్లి, దండ్రుల ప్రోత్సాహంతోనే ఈ స్థాయిలో ఫలితాలు తీసుకురాగలిగామని అన్నారు. వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రాబో విద్యా సంవత్సరంలో కూడా ఇలాంటి సహకారాన్ని ఆశిస్తున్నట్లు తెలిపారు.

కళాశాలను పునరుద్ధరించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - కొల్లూరు


జూనియర్ కళాశాలను ఎయిడెడ్‌గా కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ వినతి

విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో నూతనంగా ఏర్పడిన టిడిపి ప్రభుత్వం పేదలకు ఉచిత విద్య అందించే విధంగా దృష్టి పెట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి మనోజ్ కుమార్ కోరారు. 2021లో గత వైసిపి ప్రభుత్వం జీఓ నెంబర్ 42 తీసుకొచ్చి ఎయిడ్ విద్యా సంస్థలను రద్దు చేయడం వలన తమ ప్రాంతంలో ఇంటర్ విద్యకు విద్యార్థులు దూరమైనట్లు తెలిపారు. ఫలితంగా ఇక్కడి విద్యార్థులు రూ.వేల ఫీజులు చెల్లించుకుని దూర ప్రాంతాలకు వెళ్లి చదువు కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ 42ను అప్పటి ప్రతిపక్ష తెలుగుదేశం వ్యతిరేకించినదని గుర్తు చేశారు. అప్పట్లో తాము, విద్యార్థులు ఆందోళన చేశామని తెలిపారు. నేడు నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు జీఓ నెంబర్ 42 రద్దుచేసి తిరిగి ఎయిడ్ విద్యా సంస్థలను పునరుద్ధరించాలని, పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని కోరారు. 1974లో ఏర్పాటు చేసిన జివిఎస్ఆర్ అండ్ ఎఎస్ఆర్ జూనియర్ కళాశాల ఈ ప్రాంతంలో ఎంతో మంది విద్యార్థు లకు ఇంటర్ విద్యను అందించిందని తెలిపారు. విద్యార్థులను విద్యవంతులుగా తీర్చి దిద్దినదని తెలిపారు. అలాంటి కళాశాల ప్రైవేట్ కళాశాలగా మారడం వలన అనేక మంది పేద విద్యార్థులు ఆర్థికంగా చదువుకొన డానికి ఇబ్బందులు పడ్డారని తెలిపారు. అందువలన ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం జివిఎస్ అండ్ ఎఎస్ఆర్ కళాశాలను ఎయిడెడ్ కళాశాలగా కొనసాగిం చేందుకు అనుమతి ఇచ్చి పేద విద్యార్థులు తక్కువ ఖర్చుతో తల్లిదండ్రులకు అందుబాటులో ఉండి చదువుకునే అవకాశం కల్పించాలని కోరారు. అనంతరం తెలుగుదేశం మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బోనిగల సుబ్బారావు, కళాశాల విద్యార్థులు ఉన్నారు.

'ఆర్కిడ్స్' లో నూరు శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - అద్దంకి

తమ విద్యా సంస్థను ప్రారంభించిన 14ఏళ్లలో 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో పట్టణంలో 13 సంవత్సరాలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ఫలితాలకు ఐకాన్‌గా ఆర్కిడ్స్ నిలిచిందని ప్రిన్సిపాల్ పి కిరణ్ బాబు అన్నారు. హంగు, ఆడంబరాలకు దూరంగా అతి సాధారణ విద్యార్థులతో కార్పొరేట్ స్థాయి ఫలితాలు సాధించడంలో ఆర్కిడ్స్ హై స్కూల్ అగ్ర స్థానంలో ఉందని అన్నారు. వెనుక బడిన విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు. బోధనా ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యార్థుల స్థాయిని బట్టి అర్థకయ్యే విధంగా బోధిస్తున్నట్లఉ తెలిపారు. తమ విద్యార్థి శ్యామలాదేవి 583 మార్కులు సాధించటంతో పాటు 550కి పైగా ఐదుగురు విద్యార్థులు, 500కు పైగా ఏడుగురు మార్కులు సాధించారని అన్నారు. నూరు శాతం ఉత్తీర్ణతతో ఉత్తమ విద్యా సంస్థగా తల్లిదండ్రుల మెప్పు పొందటం ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుండి ఐదు నుండి 9వ తరగతి వరకు అకాడమీ ద్వారా ఐఐటీలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించ నున్నట్లు కిరణ్ బాబు తెలిపారు.

'గ్రావిట్ గ్లోబల్' మొదటి అడుగుతోనే విజయం

ప్రజాశక్తి - అద్దంకి

పాఠశాల విద్యలో ఉత్తమ బోధన అందిస్తూ 10వ తరగతి మొదటి బ్యాచ్‌లోనే అత్యుత్తమ ఫలితాలు సాధించామని 'గ్రావిటీ గ్లోబల్' డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. గత కొన్నేళ్లుగా అడుగులో అడుగేస్తూ వస్తున్న తమ విద్యా సంస్థకు తమ మొదటి బ్యాచ్ విద్యార్థుల ఫలితాలు ఉత్సాహాన్ని ఇచ్చాయని అన్నారు. సిబ్బంది అంకిత భావం, విద్యార్థుల పట్టుదల ఇంతటి ఫలితాలు సాధించేందుకు దోహదపడ్డాయని అన్నారు. ప్రణాళికాబద్ధమైన బోధనా తీరుకు పదోతరగతి ఫలితాలే నిదర్శనమని అన్నారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత ఫలితాలు సాధించేందుకు అవసరమైన ప్రణాళికతో పనిచేస్తామని చెప్పారు. 582 మార్కులతో ముకుంద మణి దీప్ మొదటి స్థానంలో నిలిచారని తెలిపారు. 500కు పైబడి 12 మంది అత్యుత్తమ ప్రతిభ కనపరిచారని అన్నారు. రాబోవు విద్యా సంవత్సరాల్లో మరిన్ని విజయాలు సాధించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దుతామని తెలిపారు.


బదిరుల పాఠశాల్లో పుట్టిన రోజు వేడుకల దృశ్యం

బదిర విద్యార్థులకు అన్నదానం

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ సెక్రటరీ చప్పిడి వీరయ్య, అంజమ్మ మనుమరాలు 'కైరా' మొదటి పుట్టినరోజు సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సింగరకొండ రోడ్డులోని చైతన్య బదిరుల పాఠశాల్లోని విద్యార్థులకు అన్నదానం మంగళవారం చేశారు. విద్యార్థులకు పెన్నులు కూడా బహుకరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కల్మషం లేని విభిన్న ప్రతిభా వంతులైన చిన్నారి బాల, బాలికల సమక్షంలో పుట్టినరోజు వేడుక జరుపుకోవటం మంచిదని పేర్కొన్నారు. కేక్ కట్ చేసి పుట్టినరోజు జరుపుకుంటున్న చిన్నారి 'కైరా'కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరయ్య, అంజమ్మను రోటరీ సభ్యులు, పాఠశాల నిర్వాహకులు సురేంద్ర, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ చిన్ని మురళీ కృష్ణ, సెక్రటరీ చప్పిడి వీరయ్య, విశ్రాంత ఆర్‌జెడి డాక్టర్ ఉబ్బా దేవపాలన, సందిరెడ్డి శ్రీనివాసరావు, ఊటుకూరు రామకోటేశ్వరావు, పువ్వాడ రామకోటేశ్వరావు, మలాది శ్రీనివాసరావు, నర్రా శ్రీలక్ష్మి, చుండూరి మురళీ సుధాకరరావు, డాక్టర్ ఖాజా వలి, తమ్మన శ్రీనివాసరావు, గుళ్ళపల్లి సుబ్రహ్మణ్యం, ఆర్టిసి కోటయ్య పాల్గొన్నారు.

జనార్ధన్‌పై ఆశలు

- టిడ్కో ఇళ్లు, ఇళ్లపట్టాల కోసం లబ్ధిదారుల ఎదురుచూపు
- పోతురాజుకాలువ, నల్లవాగు ఆధునీకరణపై ఆశలు



ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



తాలుకా పోలీసు స్టేషన్ వద్ద ఇటీవల నిర్మించిన తారురోడ్డు

ప్రజాశక్తి- ఒంగోలు సబర్బన్

ఒంగోలు నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌పై ఆశలు పెట్టుకున్నారు. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం, జిల్లా టిడిపిలో కీలక నేతగా ఉండటం, జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కావడం, అభివృద్ధిపై ఆయనకు ఉన్న పట్టు ఇదంతా జనం ఆశలు చిగురించడానికి కారణమైంది. గత టిడిపి ప్రభుత్వ హయంలో నగరంలో ఇళ్లులేని పేదలకు టిడ్కో ద్వారా జిప్లస్ 3 పద్ధతిలో ఇళ్ల నిర్మాణం చేపట్టింది. కొప్పోలు, చింతల వద్ద సుమారు 4,125 మందికి ఇళ్లు కట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దాదాపు 80 శాతం పనులు జరిగాయి. తరువాత వచ్చిన వైసిపి ప్రభుత్వం టిడ్కో ఇళ్ల నిర్మాణంలో అవినీతి జరిగిందని రివర్స్ టెండరింగ్‌కు వెళ్లింది. ఇళ్ల నిర్మాణానికి నిధులు కూడా కేటాయించలేదు. దీంతో 80 శాతం మేర ఇళ్ల నిర్మాణం జరిగినా లబ్ధిదారులకు ఇవ్వలేదు. ప్లాట్ల కేటాయింపు జరిగినా ఇంతవరకు లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించలేదు. ఇప్పుడు టిడిపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడంతో టిడ్కో ఇళ్లు నిర్మాణం పూర్తిచేసి అప్పగిస్తారనే ఆశలు లబ్ధిదారుల్లో మొదలయ్యాయి.

గత వైసిపి ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 20వేల మందికి ఎన్నికలకు ముందు ఇళ్ల పట్టాలు ఇచ్చారు. రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు ఇచ్చారు. లబ్ధిదారులకు పొజిషన్ చూపించలేదు. ఎన్నికల కోడ్ కారణంగా పొజిషన్ చూపించే కార్యక్రమం నిలిచిపోయింది. దాదాపు రూ.20 కోట్లు కేటాయించి స్థలాలు కొనుగోలు చేసి హద్దులు ఏర్పాటు చేశారు. లబ్ధిదారులకు పొజిషన్ చూపించి, ఇళ్లు నిర్మాణం కోసం అనుమతులు మంజూరు చేయాల్సి ఉంది.

పోతురాజు కాలువ ఆధునీకరణకు ప్రభుత్వం గతంలో సుమారు రూ.70 కోట్ల నిధులు మంజూరు చేసింది. రెండు బ్రిడ్జీల నిర్మాణం పూర్తి అయ్యింది. ఇంకా ఆధునీకరణ పనులు కొనసాగుతున్నాయి. కాలువ కట్టపై ఆక్రమణల తొలగింపు నిలిచిపోయింది. దీన్ని ఇప్పుడు ఎమ్మెల్యే జనార్ధన్ ఏం చేస్తారనే చర్చ జరుగుతోంది. ఆధునీకరణ పనులు పూర్తి చేసి కాలువకు రివిట్‌మెంట్ చేస్తే వర్షాకాలంలో కూడా నగర వాసులకు ఇబ్బందులు లేకుండా ఉంటుంది. నగరంలో మురుగు, వర్షపునీరు సాఫీగా సాగిపోతుంది.

నగరంలో తాగునీటి సరఫరా అస్తవ్యస్థంగా ఉంది. మూడు రోజులకోసారి నీరు ఇస్తున్నారు. సమయ పాలన లేక పోవడంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. కొన్ని ప్రాంతాలలో అర్ధరాత్రి సమయంలో నీటి సరఫరా జరుగుతోంది. కొప్పోలు, సమతానగర్, శ్రీరాంకాలనీలకు ఐదు రోజులు, వారానికి ఒకసారి నీరు సరఫరా చేస్తున్నారు. దీంతో ఆప్రాంత ప్రజలు తరచూ ఆందోళన చేస్తున్నారు. పారిశుధ్యం నిర్వహణ గాడితప్పింది. పనిమీద పర్యవేక్షణ కొరవడింది. పారిశుధ్య కార్మికుల్లో కొంతమంది ఎక్కడ పనిచేస్తున్నారో కూడా అర్ధంకాని పరిస్థితి ఉంది. మేస్త్రీలు సక్రమంగా పనిచేయడం లేదనే విమర్శలు ఉన్నాయి.

నగర అభివృద్ధిపై దామచర్ల జనార్ధన్ అప్పుడే దృష్టి సారించినట్లు అర్ధమవుతోంది. కొన్ని చోట్ల రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. తాలుకా పోలీసు స్టేషన్ రోడ్డు, కర్నూలు రోడ్డు ఫ్లైఓవర్ పక్కన సర్వీసు రోడ్లను ఇటీవలే బాగుచేయించారు. కొన్ని రోడ్లు, కాల్వలకు టెండర్లు పిలిచినా పనులు ప్రారంభం కావడం లేదు. కాంట్రాక్టర్లకు దాదాపు రూ.20కోట్ల మేర చేసిన పనులకు బిల్లులు చెల్లించాల్సి ఉంది.

నగరపాలక సంస్థ పాలకవర్గం మొక్కుబడిగానే పనిచేస్తుంది. అడపాదడపా మీటింగులు తప్పా ప్రజలకు ఉపయోగపడే పనులేమి పెద్దగా చేయడం లేదనే విమర్శ ఉంది. ఆర్‌టిసి డిపో సమీపంలోని శ్మశాన వాటికలో గ్యాస్ క్రిమిటోరియం నిర్మించారు. అయినప్పటికీ అది ప్రజలకు అందుబాటులోకి రాలేదు. దాన్ని అందుబాటులోకి తీసుకు రావాల్సిన అవసరం ఉంది. శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాల్సి ఉంది. పార్కులు ఉన్నా వాటిల్లో పరికరాలు లేవు. ఉన్న పరికరాలు పనిచేయడం లేదు. నగరంలో కొన్ని చోట్ల రోడ్లు విస్తరణ పనులు చేయాల్సి ఉంది. డ్రెయినేజీ వ్యవస్థ మీద దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.కార్పొరేషన్‌లో నిధులు సమస్య వల్ల పాలకవర్గం కూడా పెద్దగా నగర అభివృద్ధిపై దృష్టి సారించిన దాఖలాలు లేవు. మూడు మాసాలుగా ఎన్నికల కోడ్ కారణంగా కార్పొరేషన్ కౌన్సిల్ మీటింగ్ నిర్వహణ కూడా లేదు. నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాలు అనేకం ఉన్నాయి. వాటిని అభివృద్ధి చేసి కార్పొరేషన్‌కు ఆదాయ వనరులుగా మార్చాలని గతంలో తీర్మాణాలు చేసినా పనులు ముందుకు సాగలేదు. పిపిపి పద్ధతిలో వాటిని అభివృద్ధి చేయాలనే ప్రతిపాదనలు అటకెక్కాయి. వీధి లైట్ల నిర్వహణ కూడా సక్రమంగా లేదు. చాలా చోట్ల వీధి దీపాలు ఉన్నా వెలగడం లేదు. కొన్ని కాలనీలకు కొత్తగా కరెంటు స్థంబాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. గత ప్రభుత్వం నగరానికి రోజు తాగునీటికి సంబంధించి దాదాపు రూ.320 కోట్లు కేటాయించింది. అందులో నిధులు విడుదల సమస్యగా ఉంది. కొత్త పైప్‌లైన్లు, నీటి ట్యాంక్‌ల నిర్మాణం చేయాల్సి ఉంది. కొప్పోలు, త్రోవగుంట చెరువులను సమ్మర్ స్టోరేజీ ట్యాంకులుగా మార్చాలనే ప్రతిపాదనలు ముందుకు కదలలేదు. దామచర్ల జనార్ధన్ గతంలో ఒంగోలు ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో ఒంగోలు నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. నగర అభివృద్ధిలో ఆయనకంటూ ప్రత్యేక మార్కు ఉంది. దీంతో జనార్ధన్ మరోసారి ఎమ్మెల్యేగా గెలవడంతో అభివృద్ధిపై నగర వాసుల ఆశలు చిగురిస్తున్నాయి. ఒంగోలు నగంతోపాటు కొత్తపట్నం మండంలం, ఒంగోలు రూరల్ మండలాల్లోనూ సమస్యలు అనేకం ఉన్నాయి. వాటిమీద దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.



కలెక్టర్‌ను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కలెక్టర్ దినేష్‌కుమార్‌కు సన్మానం

ప్రజాశక్తి -కనిగిరి

బదిలీపై వెళ్లనున్న జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను కలెక్టర్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా గఫార్ మాట్లాడుతూ కనిగిరిలో బైపాస్ రోడ్డు సమస్య పరిష్కారం, ప్రభుత్వ ఆసుపత్రి అభివద్ధి కలెక్టర్ ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. కనిగిరి ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపిన కలెక్టర్ దినేష్‌కుమార్‌కు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న గుత్తా వాసు

కేంద్ర మంత్రిని కలిసిన గుత్తా వాసు

ప్రజాశక్తి-టంగుటూరు

అదనపు పొగాకు కొనుగోలుపై అపరాధ రుసుం రద్దు చేయాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్‌ను పొగాకు బోర్డు వైస్ చైర్మన్ గుత్తా వాసు కోరారు. న్యూఢిల్లీలో కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. అందుకు మంత్రి పియూష్ గోయల్ సానుకూలంగా స్పందించినట్లు గుత్తా వాసు తెలిపారు. పొగాకు అదనపు పంట అమ్మకం, అదనపు పంటపై వేసే అపరాధ రుసుం రద్దు చేయాలని కోరవుతూ ఎంపీదగ్గుమాటి పురందరేశ్వరి , రైతు సంఘం సంఘం నాయకులతో కలసి కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్‌ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు గుత్తా వాసు తెలిపారు.

విద్యుత్ సమస్యల పరిష్కారంలో..

ప్రజలు భాగస్వాములు కావాలి : గఫార్



విద్యుత్ సమస్యలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ గఫార్

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి పట్టణంలో విద్యుత్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించనున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా గఫార్ మాట్లాడుతూ పట్టణంలో విద్యుత్ లోఓల్టేజి సమస్య ఉందని అధికారుల దష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. స్పందించిన అధికారులు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజలు వాటిని ఉపయోగించుకోలేదన్నారు. కొందరు సహకరించక పోవడంతో కొన్ని ప్రాంతాల్లో మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్లు రద్దు అయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యుత్ సమస్యలు పరిష్కారం కావాలన్నా, మెరుగైన విద్యుత్తు కావాలన్నా ప్రజలు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుకు సహకారాలు అందిస్తే విద్యుత్ సమస్యలు పరిష్కారమై పట్టణంలో మెరుగైన విద్యుత్ సరఫరా కు అవకాశం ఉంటుందని తెలిపారు. అర్బన్ కాలనీ లో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తయినట్లు తెలిపారు. త్వరలో స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. దీంతో విద్యుత్ సమస్యలు చాలా వరకూ పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎఇ పవన్ కుమార్, కాంట్రాక్టర్ బేరి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు మంత్రి స్వామి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -శింగరాయకొండ



రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు మరియు వద్ధుల సంక్షేమం, సచివాలయ వాలంటీర్ల శాఖ మంత్రిగా డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి బుధవారం అమరావతిలో బాధ్యతలు స్వీకరించనున్నారు. కొండపి ఎమ్మెల్యేగా వరుసగా మూడుసార్లు విజయం సాధించిన స్వామికి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు క్యాబినెట్లో మంత్రిగా అవకాశం దొరికింది. అమరావతిలోని సచివాలయంలో బుధవారం 11 గంటలకు రాష్ట్ర మంత్రిగా స్వామి బాధ్యతలు స్వీకరించనున్నారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రానికి కె.అగ్రహారం, చతుకుపాడు, నెన్నూరుపాడు, గుర్రపడియ, మూగచింతల గ్రామాలకు చెందిన రైతులు 1,254 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 1,180 బేళ్లుఅమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 74 బేళ్లను తిరస్కరించారు. కిలో అత్యధిక ధర రూ.356, అత్యల్ప ధర రూ.205, సరాసరి ధర రూ.315.18 పలికినట్లు వేలం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు.

టంగుటూరు : టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో కిలో పొగాకు అత్యధిక ధర రూ.354 పలికినట్లు వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. కారుమంచి గ్రామానికి చెందిన రైతులు 1,191 బేళ్లను మంగళవారం అమ్మకానికి తీసుకొచ్చారు. అందులో 1,090 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 101 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ. 354, అత్యల్ప ధర 205, సరాసరి ధర రూ.291-32 పైసలు పలికింది.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు : మండలంలోని ఒమ్మెవరం కమ్యూనిటీ హాల్ వద్ద చైతన్య కార్డియాక్ సెంటర్, స్మార్ట్ విజన్ ఐ హాస్పటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య కార్డి యాక్ వైద్యశాల వైద్యుడు డాక్టర్ ఎన్.శివకష్ణ ఆధ్వర్యంలో180 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఆపరేషన్లు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా తమ వైద్యశాలలో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శుద్ధజల యంత్రానికి మరమ్మతులు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు : మండల పరిధిలోని అమ్మనబ్రోలు సిఎస్ఆర్ జిల్లాపరిషత్ హైస్కూల్లో శుద్ధజల యంత్ర పరికరం మరమ్మతులకు గురైంది. విద్యార్థులకు దాహార్తి తీరేందుకు ఏర్పాటు చేసిన శుద్ధజల యంత్ర పరికరం మరమ్మతులకు గురికావడంతో నీటి కోసం ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయం గురించి తెలుసుకున్న పాఠశాల పూర్వ విద్యార్థి, జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ ఈదర హరిబాబు స్పందించి రూ.40 వేలు విరాళం అందజేశారు. ఈ నగదులో శుద్ధిజల యంత్రానికి మరమ్మతులు చేపట్టి విద్యార్థుల దాహార్తి తీర్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.సత్యవతి , స్టాప్ సెక్రటరీ బ్రహ్మయ్య, ఉపాధ్యాయులు, విద్యాకమిటీ సభ్యులు, గ్రామస్తులు విరాళం అందజేసిన హరిబాబుకు అభినందనలు తెలిపారు.

రిసెప్షన్ వేడుకల్లో బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి : దర్శి ఎఎంసి మాజీ చైర్మన్ షకీలా, మిల్లర్ బుజ్జి దంతపతుల కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకలు సోమవారం రాత్రి కురిచేడు రోడ్డులోని పూసల తిరుపతమ్మ సంజీవయ్య కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా పరిషత్తు చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎఎంసి మాజీ చైర్మన్ కెవి.రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, దర్శి మాజీ సర్పంచి చంద్రగిరి గురవారెడ్డి పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా నిర్మించిన

పొగాకు బ్యారెన్ కూల్చివేత

ప్రజాశక్తి- టంగుటూరు

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న పొగాకు బ్యారెన్‌ను అధికారులు కూల్చి వేశారు. మండల పరిధిలోని కాకుటూరివారిపాలెంలో మార్టూరి వెంకట్రావు ఎలాంటి అనుమతులు లేకుండా గతంలో పొగాకు బ్యారన్ నిర్మాణం చేపట్టారు. నివాసాల మధ్య పొగాకు బ్యారన్ నిర్మాణం ఏమిటని కాలనీ వాసులు ఆరునెలల క్రితం బ్యారెన్ నిర్మాణాన్ని అడ్డుకున్నారు. అధికార అండదండలతో ఆయన బ్యారన్ నిర్మాణాన్ని కొనసాగించారు. గ్రామ సర్పంచి సహకారంతో గ్రామస్తులు ఎంపిడిఒకు ఫిర్యాదు చేశారు. దీంతో ఇఒఆర్‌డి సాంబయ్య అనుమతులు లేకుండా నిర్మిస్తున్న పొగాకు బ్యారెన్ నిర్మాణాన్ని ఆపాలంటూ నోటీసులు గోడపై అంటించారు. ఆ నోటీసులు చించి వేసి బ్యారన్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఈ క్రమంలో కాలనీ వాసుల విన్నపం మేరకు గ్రామ సభ నిర్వహించారు. అనుమతులు లేకుండా నిర్మించిన బ్యారెన్‌ను కూల్చివేయాలని సభలో తీర్మానించారు. అనంతరం మూడుసార్లు నోటీసులు జారీ చేశారు. పోలీసుల సాయంతో మంగళవారం బ్యారెన్‌ను కూల్చి వేశారు. బ్యారెన్‌ను కూల్చే సమయంలో నిర్మాణదారుడు వెంకట్రావు పంచాయతీ కార్యదర్శి విధులకు ఆటకం కలిగించాడు. అంతేకాక దుర్భాషలాడుతూ దాడి చేసేందుకు ప్రయత్నించాడు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపాడు.



పొగాకు బ్యారెన్‌ను కూల్చి వేస్తున్న జెసిబి



ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి మదర్ థెరిసా చిత్రపటాన్ని అందజేస్తున్న నాయకులు

ఎమ్మెల్యేను కలిసిన ఆశా వర్కర్లు

ప్రజాశక్తి -హనుమంతునిపాడు

ఆశావర్కర్స్ యూనియన్ మండల నాయకులు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మదర్ థెరిసా చిత్రపటాన్ని బహూకరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ మహిళలు తన కోసం గంటల తరబడి ఎదురు చూడాల్సిన అవసరం లేదని తెలిపారు. అవసరమైతే ఉదయం 10 గంటల లోపు తమ ఇంటి కలిసి సమస్యలు చెప్పుకోవచ్చని తెలిపారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు పుస్తెల లక్ష్మీదేవి, ఎం.చాముండేశ్వరి, జల్ది లక్ష్మీదేవి, బాల చెన్నమ్మ, ఎలిజిబెత్ రాణి, మంగమ్మ, లోయసమ్మ, కమలమ్మ, అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల నియంత్రణకు చర్యలు : సర్పంచి

ప్రజాశక్తి- మద్దిపాడు



క్లోరినేషన్‌నుపర్యవేక్షిస్తున్న సర్పంచి

నీటి ద్వారా సంక్రమించే డయేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధులను నియంత్రించుటకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సర్పంచి దాసరి శిల్పా సౌందర్య తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత పై ప్రజలలో అవగాహన కలిగించే కార్యక్రమంలో భాగంగా ఏడుగుండ్లపాడులోని తాగునీటి బావులలో మంగళవారం క్లోరినేషన్ చేశారు. మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో హెల్త్ సూపర్ వైజర్ కె. బాలకోటయ్య పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ నీటిలోని బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మజీవులను చంపటానికి క్లోరినేషన్ చేస్తారని తెలిపారు. నీటిలో క్లోరినేషన్ చేసిన అర్థగంట తరువాత అవశేష క్లోరిన్ 0.2 పిపిఎం ఉండే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ గురువర్ధని, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సాయి, గ్రామ పెద్దలు ఎం. వెంకటస్వామి, డి. రమేష్, హెల్త్ వెల్నెస్‌సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.



ఎంఇఒకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఫీజు వివరాలు నోటీసు బోర్డులో పెట్టాలి

ఎంఇఒకు ఎస్ఎఫ్ఐ నాయకుల వినతి

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని , ఫీజుల వివరాలు నోటీసు బోర్డులో పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంఇఒ కె. శివాజీకి వినతిపత్రం అందజేశారు. స్థానిక ఎంఆర్‌సి భవనంలో ఎంఇఒ శివాజీని ఎస్ఎఫ్ఐ నాయకులు మంగళవారం కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జి.దేవరాజ్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు అనుమతి లేకుండా అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు విక్రయిన్నట్లు తెలిపారు. ఎక్కువ ధరలకు పాఠ్యపుస్తకాలను అమ్ముతున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అధిక ఫీజులు వసూలు చేయకుండా ఫీజు వివరాలను నోటీసు బోర్డులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు వాసుబాబు, నాయకులు ఎస్‌కె. నాగుల్‌మీరా,ఇత్తడి శ్రీకాంత్,దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

రబీలో రూ. 6.31 కోట్ల పంట నష్టం

దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్

ప్రజాశక్తి-దర్శి

దర్శి వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయ పరిధిలోని ఎనిమిది మండలాలలో రబీ సీజన్‌లో రూ. 6.31 కోట్ల రూపాయల పంట నష్టం వాటినట్లు దర్శి ఎడిఎ కె.బాలాజీనాయక్ తెలిపారు. దర్శి ఎడిఎ పరిధిలో 8 మండలాలు ఉండగా దర్శి, తాళ్లూరు మండలాల్లో ఎలాంటి పంట నష్టం జరగలేదని తెలిపారు. కురిచేడు మండలంలో 94 మంది రైతులకు సంబంధించి 165.54 హెక్టార్లలో రూ. 16.55 లక్షల మేర నష్టం జరిగినట్లు తెలిపారు. కొనకనమిట్లలో 4.025 రైతులకు సంబంధించి 3832.31 హెక్టార్లలో రూ.3.83 కోట్ల నష్టం వాటినట్లు తెలిపారు. దొనకొండ మండలంలో 314 మంది రైతులకు సంబంధించిన 297.1 హెక్టార్లలో రూ. 30 లక్షల నష్టం వాటిని తెలిపారు. పొదిలి మండలంలో 325 మంది రైతులకు సంబంధించిన 151.2 హెక్టార్లలో రూ.18 లక్షలు, ముండ్లమూరులో 702 మంది రైతులకు 509.67 హెక్టార్లలో రూ.50.5 లక్షల పంట నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు. మర్రిపూడి మండలంలో 1087 రైతులకు సంబంధించి 1017.77 హెక్టార్లలో రూ.1.17 కోట్ల పంట నష్టం వాటిల్లినట్లు ఆయన తెలిపారు. కేంద్ర బృందం పంట నష్టాన్ని పరిశీలించి అంచనా వేసినట్లు తెలిపారు.

ప్రజాశక్తి
7
బుధవారం 26 జూన్ 2024

అధికారుల సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి

కలెక్టర్ రంజిత్‌బాషా


కలెక్టర్ రంజిత్‌బాషాను సత్కరిస్తున్న అధికారులు, ఉద్యోగులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అధికారుల సహకారంతోనే 16 నెలలపాటు జిల్లా అభివృద్ధికి మంచిగా పనిచేసే అవకాశం లభించిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అన్నారు. కర్నూలు జిల్లాకు బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఆత్మీయ వీడ్కోల సన్మాన సభ మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశం మందిరంలో జరిగింది. జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు కలిసి దుశ్శాలువలు కప్పి పుష్పమాలలతో ఘనంగా సన్మానించారు. బహుమతులు, జ్ఞాపికలు, పుష్పకిరీటంతో ఆయనను సత్కరించారు. అధికారిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎంతమంది పేదలకు సహాయం చేశామనే అంశమే ఉద్యోగంలో సంతప్తినిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఎవరికీ హాని చేయవద్దని, ఎవరిని ఇబ్బంది పెట్టరాదని అధికారులకు ఆయన సూచించారు. మీరు పని చేసే ప్రాంతంలో ప్రతి అంశాన్నీ అవగాహన చేసుకుంటే మీ విధులు సులభతరం అవుతుందన్నారు. అదే సమయంలో అక్రమాలు పూర్తిగా ఆరికట్టగలమన్నారు. ఎస్పీ వకుల్‌జిందాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ ఇద్దరూ సోదరభావంతోనే అన్నింటిలోనూ తనకు సహకరించారని అభినందించారు. జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు జిల్లాకు ఒక వనరుగా నిలిచారని కితాబిచ్చారు. అందువలనే బాపట్లలో సాధారణ ఎన్నికలు సమర్థంగా నిర్వహించామన్నారు. బాపట్ల జిల్లాలోని అధికారులంతా కుటుంబ సభ్యులుగానే మెలగడం, పనిచేసిన తీరు మరువలేనిదని చెప్పారు. మీ పరిధిలో ఉన్న పేద ప్రజలకు ఖచ్చితంగా సేవ చేయాలనే తాత్పర్యం కలిగి ఉండాలన్నారు. 2008లో కడప జిల్లాలో ఆర్డీవోగా పని చేసినప్పటి నుంచి సాధించిన విజయాలను ఆయన వివరించారు. సిసిఎల్ఏలో పిడిసీఎంఆర్ గా పని చేసినప్పటి నుంచి ఈ క్రాప్ విధానం ప్రవేశ పెట్టడం, ల్యాండ్ రికార్డ్స్ ను మీ భూమి పోర్టల్ ప్రవేశ పెట్టినట్లు చెప్పారు. భూమిని జియోట్యాగ్ చేసే సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టామని, అప్పట్లో మన దేశంలోనే మొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచేలా పనిచేశానని తన అనుభవాలను పంచుకున్నారు.

క్లిష్టమైన పరిస్థితిలోనూ ఎన్నికలు సమర్థంగా నిర్వహించిన మంచి అధికారి, నాయకుడిగా జిల్లా కలెక్టర్ నిలిచారని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. చిన్న సమస్యలు, ఎలాంటి తప్పులు లేకుండా ఎన్నికలు జయప్రదంగా నిర్వహించారన్నారు. ముందుగా ఎదురయ్యే సంఘటనలు, పరిస్థితుల వలన సమస్యలు ఉత్పన్నం గాకుండా సూక్ష్మ ప్రణాళికతో పనిచేశారని వివరించారు. నియమ నిబంధనలను జిల్లా కలెక్టర్ పక్కాగా అమలు చేయడం, ప్రతి అంశంపై అవగాహన, పట్టు ఉండడంతోనే ఎన్నికలు సజావుగా సాగాయన్నారు. బాపట్లలో మంచి పేరు సంపాదించారని, అలాగే కర్నూలు జిల్లాలోనూ మంచి పేరు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

శ్రమించే తత్వం, ముందు చూపు, సూక్ష్మ ప్రణాళికతో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా సమర్థంగా పనిచేశారని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. పరిపాలన వ్యవస్థకు మార్గ నిర్దేశం చేయడం, వ్యవస్థతో చక్కగా పనిచేయించడం వంటి నాయకత్వ లక్షణాలు ఉన్న వ్యక్తిగా నిలిచారన్నారు. బాపట్ల జిల్లాను అభివద్ధి పథంలోకి తీసుకు వెళ్లారని ప్రశంసించారు. అన్ని అంశాలు, సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు ఉండడంతో అన్ని రంగాలలో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా 5వ స్థానంలో నిలిచిందని వివరించారు. జిల్లా కలెక్టర్ తో పని చేసిన అనుభవాలను ఆయన పంచుకున్నారు. ముఖ్యంగా మానవ వనరులు సద్వినియోగం చేసుకోవడం, అధికారులు, ఉద్యోగులకు బాధ్యతలు కేటాయించే అంశం మేనేజ్మెంట్ చేయడం అభినందనీయమన్నారు. మంచి విలువలతో పనిచేశారని, ఎన్నికలలోనూ ఇతర జిల్లాలకంటే బాపట్ల ఉత్తమ జిల్లాగా నిలిచేలా సేవలందించారన్నారు. బాపట్ల ఆర్డిఓ జి.రవీందర్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ వీడ్కోల సన్మాన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, చీరాల, రేపల్లె ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా నిర్మించిన వైసిపి జిల్లా కార్యాలయానికి నోటీసులు


వైసిపి జిల్లా కార్యాలయం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్లలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన వైసీపీ జిల్లా కార్యాలయానికి మంగళవారం మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకట రమణ పేరుతో నోటీసులు జారీ చేశారు. ఆయన అందుబాటులో లేకపోవడంతో నోటీసును వైసిపి భవన గేట్ గోడకు మున్సిపల్ సిబ్బంది అంటించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు మోపిదేవికి రిజిస్టర్ పోస్టులో నోటీసులు పంపినట్లు తెలిపారు. బాపట్ల పట్టణంలో 216 జాతీయ రహదారికి సమీపంలో ఉన్న ఎపిఐఐసి భూముల్లో పార్టీ కార్యాలయ భవనాన్ని ఎలాంటి పురపారక సంఘం అనుమతులు లేకుండా నిర్మించారు. పారిశ్రామికవాడకు కేటాయించిన భూముల్లో రెండెకరాల భూమిని 2022 డిసెంబరు నెలలో ఎకరాకు ఏడాదికి రూ.1000 చొప్పున ఫీజు చెల్లించేలా రెండు ఎకరాల భూమిని వైసిపి కార్యాలయం కోసం గత వైసిపి ప్రభుత్వ హయాంలో కేటాయించారు. సదరు స్థలం విలువ సుమారు రూ.10 కోట్లు ఉంటుందని అంచనా. అయితే ఈ స్థలం ఆర్‌టిసికి కేటాయించారని అప్పటి డిపో మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. కానీ ఆ స్థలం ఎపిఐఐసి చెందినదంటూ తెలిపిన అధికారులు ఫిర్యాదు చేసిన డిపో మేనేజర్‌ను బదిలీ చేశారు. అప్పట్లో జిల్లా కలెక్టర్ కూడా ఈ విషయమై విలేఖరుల సమావేశం పెట్టి వివరణ ఇచ్చారు. ఈ మేరకు అప్పటి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొట్టు సత్యనారాయణ వైసిపి కార్యాలయ భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. కానీ భవన నిర్మాణానికి పట్టణ ప్రణాళిక విభాగం నుంచి అనుమతులు పొందింది లేదు. మున్సిపల్ అధికారులు కూడా పట్టించుకోలేదు. ప్రస్తుతం భవన నిర్మాణం దాదాపు పూర్తయిన క్రమంలో రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైసిపి జిల్లా కార్యాలయ భవనాన్ని అనుమతులు లేకుండా నిర్మించిన విషయం వెలుగులోకొచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి కార్యాలయ భవనాల విషయంపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో మున్సిపల్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక అధికారులు నోటీసులు ఇచ్చేందుకు సిద్ధపడ్డారు. అయితే సదరు భవనంలో ఎవరు లేకపోవడంతో అక్కడి గోడకు నోటీసులు అంటించారు.

హత్య కేసును ఛేదించిన పోలీసులు

అభినందించిన జిల్లా ఎస్పి


వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ శ్రీధర్‌రావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వినీత్ శ్రీ వాస్తవ అనే యువకుడి హత్య కేసును పోలీసులు ఛేధించారు. ప్రకాశం జిల్లా పోలీసులు గంటల వ్యవధిలో నిందితులను అరెస్టు చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో అదనపు ఎస్‌పి(క్రైమ్) ఎస్‌వి శ్రీధర్ రావు వెల్లడించారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ధృవ్‌చంద్రవర్మ 20 ఏళ్ళ క్రితం ఒంగోలు వచ్చి పిఒపి(సీలింగ్) మేస్త్రిగా పనిచేస్తూ సుజాతనగర్‌లో నివాసం ఉంటూ తన రాష్ట్రం నుండి పనుల కోసం మనుషులను తెచ్చి వారికి తన ఇంటి కింది గదిలో నివాసం ఏర్పాటు చేశాడన్నారు. హత్య జరగటానికి సుమారు 20 రోజుల ముందు మతుడు వినీత్ శ్రీ వాస్తవ హైదరాబాద్ నుండి పనుల కోసం ధృవ్ చంద్ర వర్మ వద్ద పనిలో వద్ద పని చేస్తున్న మిగతా పని వారు సుజాత నగర్ లోని గదిలో ఉండగా మతుడు తన అన్న పెళ్లి ఉందని అడ్వాన్స్ గా రూ.10 వేలు డబ్బులు కావాలని అడిగాడన్నారు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగిందన్నారు. మృతుడు తాను గతంలో ముంబైలో రెండు మర్డర్లు చేశానని, మిమ్మల్ని చంపటం పెద్ద విషయం కాదని చెప్పాడన్నారు. మృతుడు ధృవ్ చంద్ర వర్మను పని వాళ్ళందరి ముందు నెట్టగా కిందపడ్డారన్నారు. దీనిని అవమానంగా భావించిన నిందితుడు వర్మ, వినీత్‌ను చంపాలని నిర్ణయించుకున్నాడన్నారు. అదే రోజు అర్ధ రాత్రి 12:30 గంటల సమయంలో మతుడితో ఆర్టీసి బస్టాండ్ వద్ద ఉన్న సమయంలో అమ్మాయిలు ఉంటారు వెళదామని నమ్మించారన్నారు. నిందితునికి చెందిన ఎపి 39 హెచ్‌క్యూ 0389 ఎఫ్‌జెడ్ బైక్‌పై ఎక్కించుకొని పేర్నమిట్ట–మంగమూరు రోడ్ లో రాంబాబు వెంచర్ దగ్గరలో ఉన్న సాగర్ కాలువ వద్దకు తీసుకెళ్ళారన్నారు. నన్ను చంపే ధైర్యం ఉందా అని వినీత్‌తో ధృవ్ చంద్ర వర్మ, మరో వ్యక్తి వాగ్వివాదానికి దిగాడన్నారు. ముందుగానే తన తో పాటు తెచ్చుకున్న కత్తిని బొడ్డులో నుండి తీసి ఒక్క సారిగా పొట్టలో పొడవపోగా వినీత్ తన ఎడమ చేతిని అడ్డం పెట్టుకోగా చేతికి రక్త గాయం అయిందన్నారు. వెంటనే నిందితుడు వినీత్ పొట్టలో పొడవగా కింద పడిపోయాడన్నారు. తరువాత వినీత్‌ను గొంతు కోసి అతి కిరాతంగా చన్నారు. చనిపోయినట్లు నిర్ధారించుకొని అతన్ని కాలువలో పడేసి అక్కడి నుండి బైక్ ఎక్కి ఇద్దరు నిందితులు వెళ్ళిపోయారన్నారు. ఈనెల 24న సాయంత్రం 05.30 గంటల సమయంలో మతుని శవం ఉన్నట్లు సమాచారం తెలుసుకున్న పేర్నమిట్ట విఆర్ఒ సంజీవరావు ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసుని జిల్లా ఎస్‌పి సవాలు గా తీసుకొని ఛేధించటానికి తన ఆధ్వర్యంలో ఒంగోలు డిఎస్‌పి పర్యవేక్షణలో ఒంగోలు టు టౌన్ సిఐ, తాలూకా సిఐ తన సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారన్నారు. వచ్చిన రాబడిన సమాచారం మేరకు ఒంగోలు టుటౌన్ ఇన్‌స్పెక్టర్ నిందితులను మంగళవారం నాలుగు గంటలకు అరెస్టు చేసి వారి నుంచి బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను త్వరగా పట్టుకున్న పోలీసులను జిల్లా ఎస్‌పి అభినందించారు.

29న జడ్పీ సమావేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 29న ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని జడ్పీ సిఇఒ కె.మాధురి ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన జరిగే సమావేశంలో ఏజెండాలో పేర్కొన్న జిల్లా అధికారులందరూ హాజరుకావాలని జడ్పీ సిఇఒ కోరారు.

‘ఉపాధి’లో వేతన బకాయిలను చెల్లించాలి

వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

ప్రజాశక్తి-కర్లపాలెం

ఉపాధి హామీ చట్టంలో పెండింగ్ వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి.కృష్ణమోహన్ అన్నారు. కర్లపాలెం మండలంలో పెద్దగొల్లపాలెం, ఎర్రంవారిపాలెం, ప్యార్లిపాడు గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీల వద్దకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ చట్టంలో పనులు ఎక్కువమందికి కల్పించటం లేదన్నారు. వేతన బకాయిలు రావటం లేదన్నారు. గతంలో లాగా పలుగు, పారా డబ్బులు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, జిల్లాలో వేతన బకాయిలు ఆరు వారాలు ఉన్నాయని వీటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. మంచినీరు, ట్రాన్స్‌పోర్టు ఛార్జీలు, పలుగు, పారలకు డబ్బులు ఇవ్వలేదన్నారు. వంద రోజుల పని చూపించాల్సి ఉన్నా ఎక్కువ మందికి మండలంలో మూడు వారాలకు మించి చూపించలేదని పేర్కొన్నారు. అధికారులు చొరవ చేసి వ్యవసాయంలో యంత్రాలు వచ్చిన తర్వాత పనులు కూలీలకు తక్కువగా ఉంటున్నాయి కాబట్టి వెంటనే పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జనం శామ్యూల్, మేట్లు బాబురావు, జకరయ్య, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్‌ను సత్కరిస్తున్న సర్పంచుల సంఘం నేతలు

కలెక్టర్ సేవలు అభినందనీయం

సర్పంచుల సంఘం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సేవలు అభినందనీయమని సర్పంచ్‌ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీరభద్రాచారి కొనియాడారు. బదిలీపై వెళుతున్న కలెక్టర్ దినేష్ కుమార్‌ను మంగళశారం సర్పంచ్‌ల సంఘం ప్రతినిధులు కలసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జి.వీరభద్రాచారి మాట్లాడుతూ కలెక్టర్ దినేష్ కుమార్ తన పదవీకాలంలో గ్రామీణ ప్రాంతాల సమస్యల పరిష్కారానికి అత్యంత చొరవ చూపారని, సర్పంచ్‌లకు ఎంతో అండగా ఉన్నారన్నారు. పేద, బడుగు వర్గాల సమస్యల పరిష్కారంలో ముందుండేవారన్నారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో అత్యంత సమర్ధనీయంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సింగరాయకొండ సర్పంచ్, జిల్లా సంఘం కార్య నిర్వాహక అధ్యక్షులు తాటిపర్తి వనజ, ఉపాధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిలో

అధికారుల సహకారం అభినందనీయం

కలెక్టర్ దినేష్‌కుమార్‌కు ఆత్మీయ వీడ్కోలు



కలెక్టర్‌కు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలోని అధికారుల సహకారం, సమన్వయంతో ప్రకాశం జిల్లాను అభివద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లగలిగానని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. జిల్లాను అభివద్ధి దిశగా తీసుకెళ్లడంలో తన వంతు ప్రయత్నం చేశానన్నారు. ఈ క్రమంలో అధికారులు, ఉద్యోగులు అందించిన సహకారం ఎంతో అభినందనీయమన్నారు. బదిలీపై వెళుతున్న ఆయనకు జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఒంగోలు రిమ్స్ ఆడిటోరియంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విధి నిర్వహణలో కలెక్టర్‌తో తమకున్న అనుబం ధాన్ని ఈ సందర్భంగా అధికారులు గుర్తు చేసుకు న్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భౌగోళికంగా, సామాజికంగా భిన్న పరిస్థితులు కలిగిన ప్రకాశం జిల్లాలో పని చేసే అవకాశం తనకు దక్కిందన్నారు. పేదలకు, బాధితులకు న్యాయం చేస్తూ ప్రభుత్వపరంగా వారికి అండగా నిలవడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగికీ కర్తవ్యంగా ఉంటుందన్నారు. ఈ విషయంలో తనకు సహకరించిన ఉద్యోగులందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ కతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు విజయవంతంగా నిర్వ హించడంలో పోలీసు, జిల్లా రెవెన్యూ, ఇతర శాఖల సమన్వయంతో సాధ్య పడిందన్నారు. ఇందులో కలెక్టర్ పాత్ర ఎంతో కీలకమైందన్నారు. అనంతరం కలెక్టర్ దినేష్‌కుమార్‌ను జిల్లా అధికారులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహూకరిం చారు. కార్యక్రమంలో కలెక్టర్ సతీమణి, సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయ కృష్ణన్, జెసి ఆర్.గోపాలకృష్ణ, ఏఎస్‌పి కె.నాగేశ్వర రావు, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్‌ఒ ఆర్.శ్రీలత, వివిధ శాఖల జిల్లా, డివిజన్ అధికారులు, ఏపీ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ నాయకులు కృష్ణ మోహన్, ఎన్జీవోల అసోసియేషన్ నాయ కులు కె.శరత్ బాబు, ఏపీ జిఈఎఫ్ నాయ కుడు ఒంగోలు చిట్టి బాబు, విఆర్‌ఒ అసోసి యేషన్ నాయకులు ఆదిరెడ్డి, రిటైర్డ్ హెడ్మా స్టర్ రామ్ గోపాల్ రెడ్డి, దళిత సంఘం నాయ కులు బిళ్లా చెన్నయ్య, వివిధ శాఖల అధి కారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



కలెక్టర్ దంపతులకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డిఆర్‌ఒ శ్రీలత

ఎంపీ మాగుంటకు ఘన సత్కారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని పలువురు మాగుంట అభిమానులు ఘనంగా సత్కరించారు. ఐదోసారి ఒంగోలు పార్లమెంట్ సభ్యునిగా మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రమాణం చేయటంతో ఢిల్లీలోని మాగుంట కార్యాలయంలో మంగళవారం విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాగుంట అభిమానులు ఏర్పాటు చేసిన కేకును ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కోసి పంపిణీ చేశారు. ఎంపీ మాగుంటను పలువురు అభిమానులు భారీ గజమాలలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి జ్ఞాపికలు బహూకరించారు. కార్యక్రమంలో తాతా ప్రసాద్, అయినాబత్తిన ఘనశ్యామ్, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ బెల్లం సత్యనారాయణ, టిడిపి నాయకులు పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్‌రెడ్డి, పిడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ కండే శ్రీనివాసులు, శ్రీ సరస్వతి విద్యా సంస్థల అధినేత ఏవి రమణారెడ్డి క్వాయర్ బోర్డు మాజీ సభ్యులు కెవిపిఎస్ రత్నరాజు, కుప్పా రంగనాయకులు, ఆత్మకూరి బ్రహ్మయ్య, ఆర్యవైశ్య నాయకులు మిరియాల కృష్ణమూర్తి, పలు మండలాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.